గురువారం 16-01-2025

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 548 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయోచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com

## నీటి కేటాయింపులపై బలమైన వాదనలు వినిపించాలి..

• ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



3 లో

ముందడుగు ఢిల్లీ

తెలంగాణకు అంతరాష్ట్ర నదీ జలాల వివాద చట్టం (ఐఎస్ఆర్డబ్ల్యూడీఏ)-1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు చేపట్టాలనే విషయంపై కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-I (కేడబ్ల్యూడీటీ-I) ఎదుట బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం (ఏపీఆర్ఏ)-2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఏపీఆర్ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌనిల్ సైతం సెక్షన్ 3

మిగితా వివరాలు 3లో

## కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

- కొత్త భవనానికి 'ఇందిరాగాంధీ భవన్' అని పేరు
- ప్రారంభించిన మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ

2 లో



## కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో నిరాశ..

• పిటిషన్ తిరస్కరించిన సర్వోన్నత న్యాయస్థానం



2 లో

## ఖమ్మం పత్తి మార్కెట్‌లో అగ్నిప్రమాదం

400 బస్తాల కాటన్ బూడిద



3 లో

## తిరుమలలో నకిలీ టికెట్లతో దర్శనం

ఐదుగురు నిందితులను గుర్తించిన అధికారులు



2 లో

## న్యూఢిల్లీ అభ్యర్థిగా కేజ్రీవాల్ నామినేషన్ దాఖలు

• కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు
• అనంతరం రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు ర్యాలీ



2 లో

## స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు ఊరట



3 లో

ముందడుగు
గురువారం 16-01-2025 హైదరాబాద్

# కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో నిరాశ..

ముందడుగు ఢిల్లీ

మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను సర్వోన్నత న్యాయ స్థానం కొట్టివేసింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. ఫార్ములా-ఈ కారు రేసులో ఈనెల 8న ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఏసీబీ నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని తెలంగాణ హైకోర్టులో కేటీఆర్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం



ముందడుగు ఢిల్లీ

కాంగ్రెస్ పార్టీ తన నూతన కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించారు. కొత్త భవనానికి 'ఇందిరాగాంధీ భవన్' అని పేరు పెట్టారు. దీన్ని పార్టీ అగ్రనేత సోనియాగాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాల్గొన్నారు. ప్రస్తుతం అక్బర్ రోడ్డు 24వ నంబర్ బంగ్లాలో ఏఐసీసీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ బంగ్లాల్లో పార్టీ కార్యాలయాలు ఉండకూడదని గతంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు అనుగుణంగానే పార్టీలు సొంత భవనాలు నిర్మించుకున్నాయి. ఐదు దశాబ్దాలుగా అక్బర్ రోడ్డులోనే కాంగ్రెస్ కార్యకలాపాలు నిర్వహించింది. 1978 నుంచి ఇది ఏఐసీసీ కేంద్ర కార్యాలయంగా ఉంది.

# తిరుమలలో నకిలీ టికెట్లతో దర్శనం

ముందడుగు తిరుమల

తిరుమలలో నకిలీ ప్రత్యేక ప్రవేశ దర్శనం (రూ. 300 టికెట్లు) టికెట్లతో భక్తులకు శ్రీవారి దర్శనం కల్పిస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కొందరు దళారులు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం నకిలీ టికెట్లతో భక్తులకు శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. అనుమానం వచ్చిన తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) విజిలెన్స్ అధికారులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద కొందరు భక్తులను నిలిపివేశారు. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు.. ట్యాక్సీ డ్రైవర్ల ద్వారా నకిలీ టికెట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. విచారణలో మరో ఐదుగురు నిందితులను అధికారులు గుర్తించారు. వారిలో రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం కౌంటర్ ఉద్యోగి లక్ష్మీపతి, అగ్నిమాపక శాఖ సిబ్బంది మణికంఠ, భాను ప్రకాశ్, ట్యాక్సీ డ్రైవర్లు శశి, జగదీశ్ ఉన్నారు. లక్ష్మీపతి విధుల్లో ఉన్నప్పుడు నకిలీ టికెట్లతో దర్శనానికి పంపుతున్నట్లు గుర్తించారు. మణికంఠ సాయంతో నకిలీ టికెట్లు తయారు చేస్తున్నారని.. ట్యాక్సీ డ్రైవర్లు శశి (తిరుపతి), జగదీశ్ (చెన్నై) ద్వారా భక్తులకు టికెట్లు విక్రయిస్తున్నట్లు తేల్చారు.

హైదరాబాద్, ప్రొద్దుటూరు, బెంగళూరుకు చెందిన 11 మంది భక్తుల నుంచి రూ.19వేలు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ప్రస్తుతం ఈ ఐదుగురు నిందితులను తితిదే విజిలెన్స్ అధికారులు, వన్‌టౌన్ పోలీసులు విచారిస్తున్నారు.

# న్యూఢిల్లీ అభ్యర్థిగా కేజ్రీవాల్ నామినేషన్ దాఖలు

ముందడుగు న్యూఢిల్లీ

ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్ననేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నేడు తన నామినేషన్ దాఖలు చేశారు. న్యూ ఢిల్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్న ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి కన్నాట్ ప్రాంతంలోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రిటర్నింగ్ ఆఫీస్‌కు ర్యాలీగా వెళ్లి.. అక్కడ నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కాగా ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. కల్కాజీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఢిల్లీ సీఎం అతిశీ మంగళవారం నాడు నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే...



ముందడుగు
గురువారం 16-01-2025 హైదరాబాద్

## నీటి కేటాయింపులపై
# బలమైన వాదనలు వినిపించాలి..

(మొదటి పేజీతరువాయి)

ఆధారంగా నీటి పంపకాలు రెండు రాష్ట్రాల మధ్య చేపట్టాలని సూచించిందని సీఎం తెలిపారు.

కేడబ్ల్యూడీటీ-I తదుపరి విధివిధానాలపై (ఫర్దర్ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా అత్యున్నత న్యాయస్థానం ఎటువంటి స్టే ఇవ్వని విషయాన్ని సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తదితరులు పాల్గొన్నారు.ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు (జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ) తెలంగాణ తరఫున అభ్యంతరాలు తెలుపుతూ లేఖలు రాయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా ఏ నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలని సీఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం ముంపు విషయంపై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం చేయించే అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం సూచించారు.



## ఖమ్మం పత్తి మార్కెట్‌లో
# అగ్ని ప్రమాదం

**ముందడుగు ఖమ్మం**

ఖమ్మం పత్తి మార్కెట్‌లో బుధవారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. మంటలు అంటుకుని దాదాపు 400 పత్తి బస్తాలు అగ్నికి ఆహుతైనట్లు తెలుస్తోంది.సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పత్తి మార్కెట్‌కు ఈనెల 16వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ఉన్నాయి. సంక్రాంతికి ముందు కొందరు వ్యాపారులు రైతుల వద్ద కొనుగోలు చేసిన పత్తిని మార్కెట్ యార్డులో ఉంచారు. అగ్నిప్రమాదంలో కాలిపోయిన పత్తి వ్యాపారులదని భావిస్తున్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో
# చంద్రబాబుకు ఊరట

**ముందడుగు అమరావతి**

ఏపీలో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో 2023లో ఏపీ హైకోర్టు బెయిల్‌ను మంజూరు చేసింది. ఈ బెయిల్‌ను రద్దు చేయాలని నాటి వైసీపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. పిటిషన్‌పై బుధవారం సుప్రీంకోర్టులో విచారణ రాగా జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం విచారించి కేసును కొట్టివేసింది. ఇప్పటికే ఈ కేసులో ఛార్జిషీట్ ఫైల్ చేశారని రాష్ట్రప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి వివరించగా ఛార్జిషీట్ దాఖలైనందున జోక్యం అవసరంలేదని జస్టిస్ బేలా త్రివేది అభిప్రాయ పడింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం వేసిన బెయిల్ రద్దు పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది .చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని ఓ పాత్రికేయుడు ఇంటర్‌లొకేటరీ అప్లికేషన్ దాఖలు చేయగా సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ కేసుతో మీకేం సంబంధం? మీరెవరు? పిల్ దాఖలుకు అర్హత ఏందని ప్రశ్నించింది. బెయిల్ వ్యవహారాల్లో మూడో వ్యక్తి ఎందుకు ఉంటారని ప్రశ్నించింది. సంబంధం లేని అంశంలో పిటిషన్ ఎలా వేస్తారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మళ్లీ ఇలా జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని కోర్టు హెచ్చరిస్తూ ఇంటర్‌లొకేటరీ అప్లికేషన్‌ను డిస్మిస్ చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు 53 రోజుల పాటు జైలులో ఉన్నారు.

## తెలంగాణ హైకోర్టుకు
# నలుగురు కొత్త జడ్జిలు..!




**ముందడుగు ఢిల్లీ**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులకు జడ్జిలుగా పలువురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. తెలంగాణ హైకోర్టుకు నలుగురు, ఏపీ హైకోర్టుకు ఇద్దరి పేర్లను సిఫారసు చేసింది సుప్రీంకోర్టు కొలీజియం. తెలంగాణ హైకోర్టుకు వై రేణుక, నందికొండ నర్సింగరావు, తిరుమల దేవి, మధుసూదన్ రావు, ఏపీ హైకోర్టుకు హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు పేర్లను సిఫారసు చేసింది. జ్యుడిషియల్ ఆఫీసర్ల కోటాలో ఈ ఆరుగురు పేర్లను కొలీజియం సిఫారసు చేసింది.

ముందడుగు
గురువారం
16-01-2025
హైదరాబాద్

# దుమ్ము రేపుతున్న 'సంక్రాంతికి వస్తున్నాం'



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంటోంది. విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వచ్చిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ సంక్రాంతి సెలవులను పూర్తిగా క్యాష్ చేసుకుంటోంది. ఫ్యామిలీ, కామెడీ, ఎమోషన్ల మేళవింపుతో ప్రేక్షకులను థియేటర్లకు రప్పించింది. అనిల్ రావిపూడి - వెంకటేష్ కాంబినేషన్లో వచ్చిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కలెక్షన్లు అందుకున్నాయి. ఇక మరోసారి అదే స్థాయిలో ఈ కాంబినేషన్ దుమ్ము రేపుతోంది. ప్రేక్షకుల నుండి పాజిటివ్ టాక్ పొందిన ఈ సినిమా మొదటి రోజే మంచి కలెక్షన్లు రాబట్టింది. విడుదలకు ముందు నుంచే సినిమాపై మంచి హైప్ ఉండటంతో ఫస్ట్ డే బుకింగ్స్ హౌస్‌ఫుల్‌గా ముగిశాయి.పండుగ సీజన్ కావడంతో కుటుంబ ప్రేక్షకుల ఆదరణ బాగా కనిపిస్తోంది. ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా సంక్రాం తికి వస్తున్నాం అనేక రికార్డులను బద్దలు కొట్టే దిశగా సాగుతోంది. బాక్సాఫీస్ రిపోర్ట్ ప్రకారం, ఈ సినిమా మొదటి రోజే ప్రపంచవ్యాప్తంగా 25.72 కోట్ల షేర్‌ను రాబట్టింది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో మంచి ఆక్యుపెన్సీతో ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ స్టార్ట్ తీసుకుంది. కామెడీతో పాటు వెంకటేష్ అభిమానులకు కావలసిన మాస్ ఎలిమెంట్లు ఈ సినిమాలో పుష్కలంగా ఉండటంతో ప్రేక్షకులు థియేటర్లకు క్యూ కడుతున్నారు. ఫస్ట్ డే కలెక్షన్లలో నైజాం, సీడెడ్ ఏరియాల్లో ఈ సినిమా మంచి వసూళ్లు సాధించింది. అలాగే, కర్ణాటక, ఓవర్సీస్ మార్కెట్లలోనూ సినిమాకు మంచి ఆదరణ లభించింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు టాక్ బాగా ఉండటంతో రాబోయే రోజుల్లో కలెక్షన్లు మరింతగా పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ సినిమా పండుగ సీజన్‌లో ఫ్యామిలీ ఆడియన్స్‌ను బాగా ఆకర్షిస్తుందనే నమ్మకంతో మేకర్స్ భారీ ప్రమోషన్లు నిర్వహించారు. మొదటి రోజు సాధించిన వసూళ్లు చూస్తుంటే, సినిమా బ్రేక్ ఈవెన్ టార్గెట్‌ను సులభంగా చేరుకుంటుందని స్పష్టమవుతోంది.


## 'ఘాటి'లో తమిళ నటుడు..
# ఫస్ట్ లుక్ రిలీజ్




అగ్ర కథానాయిక అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఘాటి. ఈ సినిమాకు వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. 4 ఏండ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అనుష్క పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఈ సినిమాను సమ్మర్ కానుకగా ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది.ఈ సందర్భంగా ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. ఇందులో భాగంగానే మూవీలో కీలక పాత్రలో నటిస్తున్న పాత్రను పరిచయం చేసింది. ఈ సినిమాలో తమిళ నటుడు విక్రమ్ ప్రభు కీ రోల్ పోషిస్తుండగా ఆయన బర్త్‌డే సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ సినిమాలో విక్రమ్ దేసి రాజు అనే పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం తెలిపింది.
ఈ సినిమాలో అనుష్క ట్రైబల్ అమ్మాయి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. భారతదేశంలోని కొండ లోయలలో నివసించే జీవితాల ఆధారంగా ఈ సినిమా రానుంది. ఇందులో అనుష్క ఒక బాధితురాలి నుంచి క్రిమినల్‌గా, అనంతరం లెజెండ్‌గా ఎలా మారింది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే అంటూ మేకర్స్ తెలిపారు. ఇక కొండపోలం వంటి భారీ డిజాస్టర్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తుంది. ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు దర్శకుడు శంకర్.
ఆయన మాట్లాడుతూ.. గేమ్ ఛేంజర్ రన్‌టైంతో నేను సంతృప్తిగా లేనని వెల్లడించారు. మొదటగా నేను అనుకున్న దాని ప్రకారం.. ఈ చిత్రం 5 గంటల రన్‌టైంతో ఉండాలి. కానీ సమయాభావం వల్ల కొన్ని సీన్స్ కట్ చేయాల్సి వచ్చింది. దీంతో సినిమా అనుకున్నంతా మంచిగా రాలేదు అంటూ శంకర్ వెల్లడించారు. దీంతో ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

## 'గేమ్ ఛేంజర్' రన్‌టైంతో
# నేను సంతృప్తిగా లేను : శంకర్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్ అనగానే ఓ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. శంకర్ నేరుగా తెలుగులో తీసిన తొలి సినిమా కావడం, దిల్ రాజు లాంటి నిర్మాత చేతులు కలపడం, సంక్రాంతి బరిలో అందరికంటే ముందుగా అడుగుపెట్టడం.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, అంచనాలున్న సినిమాగా 'గేమ్ ఛేంజర్' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే అంచనాలు భారీగా ఉన్నప్పటికి రొటీన్ కథ అవ్వడంతో ప్రేక్షకులు ఈ సినిమాని తిప్పికొట్టారు.

# 90స్ మిడిల్ క్లాస్ బయోపిక్'కి సీక్వెల్

90స్ మిడిల్ క్లాస్ బయోపిక్'.. అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు దర్శకుడు ఆదిత్య హాసన్ టాలీవుడ్ నటుడు శివాజీ కీలక పాత్రలో నటించిన ఈ సిరీస్‌లో వాసంతిక, రోహన్, స్నేహాల్ కామత్ కీలక పాత్రల్లో నటించారు. ఈటీవీ విన్‌లో విడుదలైన ఈ సిరీస్ సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ వెబ్ సిరీస్ అనంతరం దర్శకుడు ఆదిత్య హాసన్ ఆనంద్ దేవరకొండతో ఒక సినిమా చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్, ఫోర్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై నాగవంశీ ఈ సినిమాను నిర్మించబోతున్నాడు.
తాజాగా ఈ ప్రాజెక్ట్‌ను సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోను సంక్రాంతి పండుగ కానుకగా పంచుకున్నారు మేకర్స్. ప్రొడక్షన్ 32 అంటూ వస్తున్న ఈ చిత్రం ఒ90స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ సీక్వెల్‌గా రాబోతుంది. ఇందులో శివాజీ చిన్న కొడుకు పాత్రలో ఆనంద్ దేవరకొండ కనిపించబోతున్నాడు. బేబీ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి చైతన్య ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు దర్శకుడు ఆదిత్య హసన్ ప్రకటించాడు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ వీడియోను మీరు కూడా చూసేయండి.

